# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.**06.09.2025.**

## మరణించిన హోంగార్డు కుటుంబానికి ఆర్ధిక సహాయం అందించిన పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు

విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించిన లేక పదవీ విరమణ చేసిన వారు ఆర్ధికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన హోంగార్డు కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన హోంగార్డులకు ఆర్ధిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే.

ఈ సందర్భంగా హోంగార్డ్ (హెచ్.జి. నెం 941) ఎన్.అర్జునరావు (50 సం.) గారు విజయవాడ నగర హోంగార్డు యూనిట్ నందు విధులు నిర్వహిస్తూ ప్రధానమంత్రి గారి బందోబస్త్ నిమిత్తం విశాఖపట్నం వెళ్లి విధులు నిర్వహిస్తున్న సమయంలో హార్ట్ఎటాక్ తో మరణించినారు. మరణించిన హోంగార్డు ఎన్.అర్జునరావు గారి కుటుంబానికి ఆర్ధిక సహాయంగా రూ. 5 లక్షల నగదు చెక్కును ఈ రోజు ది.**06.09.2025**వ తేదీన పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ గారి చేతులమీదుగా ఎన్.అర్జునరావు గారి భార్య ఎన్.వి.లక్ష్మి గారికి అందజేయటమైనది.

ఈ కార్యక్రమంలో హోంగార్డు ఆర్.ఐ. శ్రీ కె.సుధాకర రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

*** * ***